నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 28 అక్టోబరు 2024 | పేజీలు 8

### నిబంధనల ప్రకారం లైసెన్సులు

# మంజూరు చేయాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** నియమ నిబంధనల ప్రకారం బాణాసంచా స్టాల్స్ ఏర్పాటుకు లైసెన్సులు మంజూరు చేయాలని, ప్రమాదాలు జరుగకుండా సురక్షితమైన వాతావరనంలో దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. బాణాసంచా స్టాల్స్ ఏర్పాటుకు చేసేందుకు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిపై ఏమైనా నేర చరిత్ర ఉందా? లేదా? అని వెరిఫై చేసి లైసెన్సులు ఇవ్వాలన్నారు. దుకాణానికి, దుకాణానికి మధ్య మూడు మీటర్ల దూరంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.

మిగతా 2లో

నంద్యాల మున్సిపాలిటీ అభివృద్ధి ఆటంకానికి సంచలన నిర్ణయాలకు వేదికగా మారింది. అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలకు భిన్నంగా మున్సిపల్ అజెండాలో చోటును కల్పిస్తున్నారు. ప్రధాన పట్టణాల్లో అభివృద్ధిలో భాగంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించడం అనవాయితీగా వస్తుంది. నంద్యాల మున్సిపాలిటీలో 25 ఏళ్ళ క్రితం మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. ఆ మాస్టర్ ప్లాన్ గడువు 20 ఏళ్ళు కావడంతో తాజాగా నూతన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. కొత్త మాస్టర్ ప్లాన్‌లో రోడ్డును కుదిస్తూ మున్సిపల్ సమావేశంలో ఒక అంశంగా చేర్చడం వెనుక తెర వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై జిల్లా కేంద్రంలో చర్చ జరుగుతుంది. నంద్యాల అభివృద్ధి ఆటంకానికి సూత్రదారులు ఎవరూ? పాత్రదారులు ఎవరూ అన్న చర్చ సాగుతున్న నేపథ్యంలో మేజర్ న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

- గత కౌన్సిల్‌లో తిరస్కరణ-తిరిగి తాజా అజెండాలో చోటు
- అభివృద్ధి ఆటంకానికి సూత్రధారులు ఎవరూ..?పాత్రధారులు ఎవరూ..?
- రియల్ ఎస్టేట్ వ్యూహమా..!

### మాస్టర్ ప్లాన్ రోడ్డు కుదింపు పై


# తెర వెనుక ఎవరూ..?



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం

### సమాచార హక్కు చట్టానికి

# తూట్లు..




- ఆర్.టి.ఐ. అర్జీల పట్ల నిర్లక్ష్యవైఖరి
- అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా,మండల పౌర సమాచార అధికారులు
- అప్పీల్ చేసిన సమాచారం ఇవ్వని జిల్లా పంచాయతీ అప్పిలేట్ అధికారి
- 60 రోజులు దాటినా సమాచారం ఇవ్వని జిల్లా పంచాయతిపౌర సమాచార అధికారి
- అర్జీలను చదవకుండా మొక్కుబడిగా సమాచారం పంపిన మండల రెవెన్యూ అధికారి
- అర్జీలను సంబంధిత అధికారులకు ఇచ్చి నాకు తెలియదు అంటున్న మండల పౌర సమాచార అధికారిణి
- కొత్తగా వచ్చాను.. బదిలీ అయిన అధికారికే సంబంధం అంటున్న పంచాయతీ పౌర సమాచార అధికారి

**వెల్దుర్తి,మేజర్‌న్యూస్ :** వెల్దుర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల సంబంధించిన ఏదైనా సమాచారంను సమాచార హక్కు చట్టం -2005 కింద ప్రజలు కోరితే గడువులోగా సమాచారం ఇవ్వడంలో జిల్లా మరియు మండల స్థాయి పౌర సమాచార అధికారులు అప్పిలేట్ అధికారులు పూర్తి నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తునారు అని ఆర్.టి.ఐ. అర్జిదారులు

మిగతా 2లో

సమాచార హక్కు చట్టం-2005 ముఖ్య ఉద్దేశ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు (Right to Information) సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళిన పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం (Right to Information Act) భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చు. ఈ చట్టం ద్వారా ప్రజలందరి కి ప్రభుత్వా కార్యాలయాలలో జరిగే ప్రతి పని పనులు, కార్యక్ర మాలకు గురించి తెలుసుకునే సౌలభ్యం కలిగింది. ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారం తట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి..

### శ్రీశైల డ్యామ్‌కు కొనసాగుతున్న

# వరద నీరు

- ఇన్ ఫ్లో 72,411 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 67,558 క్యూసెక్కులు
- డ్యామ్ నీటిమట్టం 884.40 అడుగులు



# ఫెవికిక్ వీరులు..

- అధికారుల ఆదేశాలు బేఖాతర్..
- రిలీవ్ ఉత్తర్వులు వచ్చినా వెల్దుర్తి పిఎస్‌ను అంటి పెట్టుకున్న ఆరుగురు పోలీసులు



**వెల్దుర్తి రూరల్, మేజర్‌న్యూస్:** ఫెవికాల్‌తోనో..ఫెవికిక్‌తోనో ఒకసారి ఏ వస్తువునైనా అతికిస్తే అలాగే అంటి పెట్టుకొని ఉంటాయన్నది అందరికీ తెలిసిందే. కాని ఫెవికాల్ కంటే బలంగా, ఫెవికిక్ కంటే ధృడంగా పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లోని ఆరుగురు పోలీసులు మాత్రం వెల్దుర్తి పోలీసు స్టేషన్‌ను వదలడం లేదు. అదేమిటంటారా..? ఈనెల 16వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 2లో

### నిధులు లేక

# నిలిచిపోయిన నిర్మాణం



నాడు నేడు కింద నిలిచి పోయిన నిర్మాణం

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనిదూదేకొండ గ్రామంలోఎంపియుపి పాఠశాలలో నాడు నేడు పనుల కింద చేపట్టిన అదనపు గదుల నిర్మాణం నిధులు లేక నిలిచిపోయాయి. ఆ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 9వ తరగతివరకు 400మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని,మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వంలో నాడు నేడు పనుల కింద రెండు

మిగతా 2లో

సూర్య
సోమవారం | 28 అక్టోబరు 2024

## నిబంధనల ప్రకారం లైసెన్సులు మంజూరు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రమాదాలు జరుగకుండా సురక్షితమైన వాతావరణంలో పండుగను జరుపుకోవాల న్నారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల మధ్య శబ్దాలు వచ్చే బాణాసంచా పేల్చవద్దన్నారు. ఒంటరిగా పిల్లలు బాణాసంచాను కాల్చడానికి అనుమతించవద్దని సూచించారు.

# ఫెవికిక్ వీరులు..!

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆయా పోలీసుస్టేషన్‌లలో ఎక్కువ కాలం విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేసిన సంగతి తెలిసిందే కదా. కర్నూలు జిల్లా వ్యాప్తంగా అనేక పోలీసుస్టేషన్‌లలో ఉన్నతాదికారుల నుండి వచ్చిన రిలీవ్ పత్రాలను తీసుకొని కొందరు పోలీసులు వారివారి బదిలీ స్థానాలకు వెళ్ళి విధులలో చేరిపోయారు.కానీ ఒక్క వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లో మాత్రం ఏకంగా ఆరుగురు పోలీసు సిబ్బంది వారికి రిలీవ్ ఉత్తర్వులు వచ్చినప్పటికీ నేటికి బదిలీ అయిన పోలీసుస్టేషన్‌లకు వెళ్ళకుండా వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లోనే తిష్టవేసుకొని కూర్చోవడంతో ఇటు ప్రజలు సైతం వీరికి ప్రత్యేకంగా ఏమైనా జిల్లా పోలీసు బాసులు ఉత్తర్వులు ఇచ్చారేమో ఇక్కడే ఉండిపోయారు అంటూ చమత్కరించుకుంటున్నారు. దీంతో జిల్లా ఎస్‌పి ఆదేశాలను సైతం సదరు ఆరుగురు పోలీసులు బేఖాతర్ చేస్తూ, వెల్దుర్తి పోలీసుస్టేషన్‌ను వదలకుండా అక్కడే ఉండిపోవడంతో ప్రజలు సైతం టక్కునా ముక్కున వేలేసుకుంటున్నారు. అంటే వారికి జిల్లా పోలీసు బాసుల ఉత్తర్వులు చిత్తుకాగితాలుగా మారాయా అనే అనుమానాలను సైతం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.




వెల్దుర్తి పోలీసుస్టేషన్

# మాస్టర్ ప్లాన్ రోడ్డు కుదింపు పై తెర వెనుక ఎవరూ ?

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపాలిటి మాస్టర్ ప్లాన్‌ను 1990లో రూపొందించారు. 20 ఏళ్ళ కాలపరిమితిని నిర్ణయించారు. ఆ మాస్టర్ ప్లాన్ గడువు 2010కి పూర్తయింది. 14 ఏళ్ళ తర్వాత 2024లో నూతన మాస్టర్ ప్లాన్ అమలులోకి వచ్చింది. గత మాస్టర్ ప్లాన్‌లో నంద్యాలలో శరవేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఒక్కటైన ఎన్‌జిఓఎస్ కాలనీ లలితానగర్‌లో 80 అడుగుల మాస్టర్ ప్లాన్ ఉండింది. అప్పట్లో మాస్టర్ ప్లాన్ రహదారిలో భవన నిర్మాణాలు జరిగాయి. లలితానగర్ అనుకొని ఉన్న ప్రాంతం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. కొత్త మాస్టర్ ప్లాన్‌లో ఆ రహదారిని 60 అడుగులకు కుదించారు. గత కౌన్సిల్ సమావేశంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు 60 అడుగుల రహదారిని 30 అడుగులకు కుదిస్తూ అజెండాలో అంశాన్ని తీసుకొని వచ్చారు. సభ్యులు కొందరు మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదని తిరస్కరించారు. ఆ అంశాన్ని ఆ సమావేశంలో వాయిదా వేశారు. తిరిగి ఈ



60 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు ఇదే

నెల 29న జరుగనున్న మున్సిపల్ సమావేశానికి మరోసారి ఈ అంశాన్ని తీసుకొని వచ్చారు. ఇక్కడి వరకు నాణెనికి ఒక వైపు కనిపిస్తుంది. మరో వైపు ఆ ప్రాంతంలో భవన నిర్మాణాలను చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యూహంలో భాగంగానే మాస్టర్ ప్లాన్ రోడ్డు కుదింపు అంశాన్ని తీసుకొని వచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. గత మాస్టర్ ప్లాన్‌లో ప్రస్తుత మాస్టర్ ప్లాన్ రహదారిలో భవన నిర్మాణాలను పరిగణలోకి తీసుకొని లలితా నగర్ లేవుట్ తర్వాత అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ రోడ్డును కొనసాగించే అవకాశం లేకపోలేదు. అయినా ఆ ప్రాంతంలో సైతం మాస్టర్ ప్లాన్ రహదారిని 30 అడుగులకు కుదించేందుకు తెర వెనుక పెద్ద కథ నడచినట్లు తెలుస్తోంది. అభివృద్ధి ఆటంకంలో భాగంగా సంచలన నిర్ణయం తీసుకునేందుకు తాజా కౌన్సిల్ సమావేశం కేంద్ర బిందువుగా మారనుంది. మాస్టర్ ప్లాన్‌ను కుదించేందుకు తెర వెనుక సూత్రదారులు ఎవరూ? .. పాత్రదారులు ఎవరూ ? అన్నది రాజకీయ వర్గాల్లో పెద్ద దుమారాన్ని రేపుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక బృందంగా ఏర్పడి అధికార ప్రతిపక్షాల సభ్యులతో ఒక అవగాహనను కల్పించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. గత కౌన్సిల్ సమావేశంలో రోడ్డు కుదింపుపై కౌన్సిలర్లు సుబ్రమణ్యం, సలాముల్లా, కృష్ణమోహన్‌లు పలు అంశాలను లెవనెత్తిన విషయం పాఠకులకు విధితమే. ఈ సమావేశంలో ఆ అంశంపై అధికార ప్రతిపక్షాలు ప్రశ్నలను లెవనెత్తకుండా కౌన్సిల్ ఆమోదానికి ఒక వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. మరి కౌన్సిల్ సభ్యులు అభివృద్ధి ఆటంకానికి భాగస్వామ్యులు అవుతారా లేదా అన్నది వేచి చూడాలి.

# శ్రీశైల డ్యామ్‌కు కొనసాగుతున్న వరద నీరు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**
కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది.జూరాల, సుంకే సుల ప్రాజెక్టుల ద్వారా శ్రీశైలం జలాశయానికి 72,411 క్యూసెక్కు ల వరద నీరు వచ్చి చేరుతోంది.జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎం సీలు కాగా ప్రస్తుతం ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 212.4385 టీఎంసీలుగా నమోదైంది.కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 67,558 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కు 1,568 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 800 క్యూసెక్కులు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 27 వేల క్యూసెక్కులు,24 గంటల కాలంలో కుడి గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 30,943 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 36,586 క్యూసెక్కుల నీటిని వినియోగించారు.రెండు జల విద్యుత్ కేంద్రాల్లో 32.098 మిలియన్ యూనిట్ల విద్యుత్ని ఉత్పత్తి చేశారు.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు..

(మొదటి పేజి తరువాయి)

వాపోతున్నారు. మండలానికి చెందినా ఏదైనా సమాచారం కోసం అర్జి పెట్టుకుంటే అ అర్జి గడువు ముగిసిన కుడా ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని తీరా అప్పిలేట్ అధికారికి అర్జి పెట్టుకున్నా ఎలాంటి ఉపయోగం లేదని అనేక రకాల ఒత్తిళ్లు పెడుతు నాయకులకు చెప్పి అర్జిలను వెనక్కి తీసుకోమని ఒత్తిళ్లకు గురిచేయడం లేదా దాడులు చేయించడం ఈ మండలం లో పని చేస్తున్నా అధికారులకు అలవాటు మారిందని విశ్వసనీయ సంచారం.

**గడువు లోగా సమాచారం ఇవ్వని జిల్లా పంచాయతి పౌర అధికారి :** వెల్దుర్తి పంచాయతికి చెందిన ఒక అంశం గురించి జిల్లా పంచాయతి పౌర సమాచార అధికారికి సుమారు 60 రోజుల కిందట పట్టణానికి చెందిన వ్యక్తీ ఆర్.టి.ఐ. కింద అర్జి పెట్టుకున్నాని ఈ దినం వరకు సమాచారం ఇవ్వలేదని మరల జిల్లా పంచాయతి అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసి 20 రోజులు దాటుతున్న ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని అర్జిదారు వాపోయాడు. చట్టాన్ని అమలు చేయడం లో జిల్లా స్థాయి అధికారులే ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఇక మండల స్థాయి లో చట్టానికి ఏమి వులువ వుతుందని అర్దికాదుడి తీవ్ర విమర్శలు చేయుచున్నాడు.

**అర్జీలను చదవకుండ సమాచారం పంపిన మండల రెవెన్యు అధికారి :** వెల్దుర్తి రెవెన్యు గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమికి సంబంధించి సమగ్ర సమాచారం ఇవ్వాలని అర్జి పెట్టుకుంటే సంబందిత పౌర సమాచార అధికారి అర్జిని పూర్తి చదవకుండ ఎదో మొక్కుబడిగ ఇవ్వాలనే ఉద్దేశ్యమో లేక అక్రమార్కులకు మేలు చేయాలనే ఆలోచనతోనో ఏక వాఖ్యంలో తానూ బదిలీ అవుతున్న రోజు పంపి చట్టాని కాపడలిసిన అధికారులే చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆర్.టి.ఐ అర్జిదారు డు తీవ్ర విమర్శలు చేయుచున్నాడు.తమ కార్యాలయంలో అందుబాటులో వున్నా సమాచారం ఇవ్వకుండ సంబంధిత అర్జిని క్షుణ్ణంగా చదవకుండ అర్జిదారుడిని కార్యాలయానికి పిలిచి ఏమి అవసరం రాజి కావచ్చు కదా నికేమి లాభం అంటూ రకరకాల ప్రశ్నలతో ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసం అని అర్జిదారులు విమర్శలు చేయుచున్నారు.

**అర్జీలను పంపిణి చేసి సంబంధం లేదు మండల పౌర సమాచార అధికారిణి :** వెల్దుర్తి మండలంలోని 23 పంచయతిలు ,18 సచివలయాలకు సంబంధించన ఏదైనా సమాచారం కోసం మండల పౌర సమాచార అధికారికి దరఖాస్తు చేసుకుంటే సదరు అధికారి అర్జిలను సంబంధిత అధికారులకు పంపిణి చేసి ఏమి కాదు ఎందుకు బయపడుతునారు ఏమి బయం లేదు మీరు వెళ్లి ఫలాన వారికి చెప్పండి అర్జి వెనక్కి తీసుకుంటారు లేదా సైలెంట్ అవుతారు గతంలో అదే చేసాం ఇప్పుడే అలాగే చేస్తే సరిపోతుంది అని అర్జికి సంబంధించన అధికారులకు హిత భోధ చేస్తున్నట్లు విశ్వసనీయ సమచారం. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే చట్టాన్ని అపహాస్యం చేస్తూ అవినీతి అక్రమాలకు సహకరిస్తూ ఇలా వ్యవహరించడం ఎంత వరకు కరెక్టు అని అర్జిదారులు ప్రజలు తమ నిరసన వ్యక్తం చేయుచున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారుల ప్రవర్తన ఏమాత్రం మారడం లేదని అధికారుల వ్యవహారశైలి ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదని వాపోతునారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వుండి ప్రభుత్వ పతకాలను ప్రజలు చేరువ చేస్తూ చతాలను కాపాడాల్సిన అధికారుల ప్రవర్తన ఆమోద యోగ్యంగా లేదని విర్మాషలు చేయుచునారు.

**కొత్తగా వచ్చాను నాకు సంబంధం అంటున్నా కార్యదర్శి :** వెల్దుర్తి పంచాయాతికి చెందిన సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న అని గడువు లోగా సమాచారం ఇవ్వాల్సిన ధికారు సుమారు 60 లుపైగా అవుతున్నా సమాచారం ఇవ్వడం లేదని తిర కార్యాలయానికి వెళ్లి సంప్రదిస్తీ నేను కొత్తగా వచ్చాను నాకు సంబంధం లేదు బదిలీ అయిన అధికార్కే సంబంధం అంటూ పొంతన లేని మాటలు చెబుతున్నారని అర్జి దారుడు వాపోతున్నారు.చట్టాన్నిఅమలు చేయాల్సిన అధికారులు చట్టాని అపహాస్యం చేస్తుంటే ఇక ప్రజలు ఎవరిని ప్రశ్నిచాలని వాపోతున్నారు. ఇంత విచిత్రమైన అధికారులు జిలాలో ఏ మండలంలో ఉండరని తమకు నచ్చినట్లుగా వ్యవహరిస్తూ తమకి తోచిన విధంగా సమాచారం ఇస్తూ అవినీతి అక్రమార్కులకు సహకరిస్తూ ప్రభుత్వా నికి చెడ్డ పేరు తెస్తున్నారని ప్రభుత్వాలు మారిన అధికారుల ప్రవర్తన మారడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు.

గతం ప్రభుత్వ హయంలో ఈ అధికారులు తాము చేసిన అవినీతి అక్రమాలు ఎక్కడ బయట పడతాయోనని అర్జిదారులకు సమాచారం ఇవ్వకుండా అప్పీల్ చేసిన అప్పిలేట్ అధికారులు కుడా సమాచారం ఇవ్వకుండా ఒత్తిళ్ళు గురి చేసారు అని ఈ అధికారులు ఎదో చేయాలనీ, ఎవరినో కాపాడాలనే ఆత్రుత, ఉత్సాహం స్పష్టంగా కనపడుతుందని ఆర్.టి. ఐ. అర్జీదారులు తీవ్రవిమర్శలు చేయుచున్నారు. ఇప్పు డు ప్రభుత్వం మారిందని అధికారులలో మార్పు రాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇక నైన ఆర్.టి.ఐ అర్జిలకు సరైన సమాచారం ఇచ్చే విధంగా చట్ట ఉద్దేశ్యాన్ని గౌరవించి అవినీతి అక్రమార్కులకు సహకరించకుండ అధికారులు తమ విధులు నిర్వర్తించే విధంగా చరాలు తీసుకోవాలని జిల్లా కల్లెక్టర్‌ను కోరుతునట్లు అర్జిదారులు కోరుతున్నారు.




వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయం



వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం




వెల్దుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం




జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం కర్నూలు

# ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు..

టిడిపి నాయకులకు.. వైకాపా నేతల హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నేతలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను వైయస్ఆర్‌సిపి నేతలు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక వైకాపా కార్యాలయంలో మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా వైకాపా బీసి సెల్ అధ్యక్షులు పోస్టుప్రసాద్‌లు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హెచ్చరించారు. నిత్యం ఎంతో మంది ప్రజలు ఉపయోగించుకొనే మున్సిపల్ కార్యాలయం ఆవరణానికి తాళం వేయడాన్ని మాత్రమే మాజీ మంత్రి బుగ్గన ప్రశ్నించాడన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలతో సైతం అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టించే హుందా రాజకీయాలు చేస్తుందెవ్వరో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. మున్సిపల్ కార్యాలయం వేరు, వాకింగ్ ట్రాక్ వేరు అనే విషయాన్ని టిడిపి నాయకులు గుర్తెరగాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూసింది మీరు కాదా అని టిడిపి నాయకులను ప్రశ్నించారు. సంబంధం లేని అంశాలలో ప్రస్తుత ఎమ్మెల్యే కోట్ల పేరును ప్రస్తావిస్తున్న మీరు అసలు కోట్లకు మిత్రులా లేక శత్రువులా అని పలువురు టిడిపి నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. మరోసారి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై అనాలోచితంగా, పరిపక్వతలేని పరిజ్ఞానంతో మీ ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేదిలేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, మహేశ్వరరెడ్డి, వైకాపా నాయకులు సోమేష్‌యాదవ్, మల్యాల శ్రీనివాసరెడ్డి, చంద్ర, టిఈ.రఘువీర్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ వైయస్ఆర్.రఫీ, సోమా నాగిరెడ్డి, చలం వంశీ, కొండపేట సతీష్‌లు పాల్గొన్నారు.

# మంచి ప్రవర్తన అలవర్చుకోవాలి – ఎస్.ఐ వెంకటేశ్వర్లు

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్ః** సమాజంలో చెడు నడవడిక వల్ల రౌడీ షీట్లు ఒపెన్ కాబడిన వారు ఇకనుంచైనా మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని ఉయ్యాలవాడ ఎస్.ఐ బి.టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లందరికీ స్టేషన్ వద్దకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో నేరాలక పాల్పడితే తమ జీవితాలను కొందరు జైళ్లపాటు చేసుకుంటున్నారన్నారు. సమాజానికి మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చ ఎడు చేసే ఆలోచన చేయరాదని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండయ్య, పి.సి సుబ్బారెడ్డి, హోంగార్డు హుసేన్ సాహేబ్ తదితరులు పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్.ఐ వెంకటేశ్వర్లు

# జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో కార్డెన్ సెర్చ్

**– ధృవపత్రాలు లేని 43 వాహనాలు సీజ్**



శిరివెళ్ళ పరిధిలోని మహదేవపురంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న సీఐ వంశీధర్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లాలోని డోన్ రూరల్ స్టేషన్ పరిధిలోని కొచ్చేర్వు, ఆళ్ళగడ్డ రూరల్, శిరివెళ్ళ సర్కిల్‌లోని మహదేవపురం, నంద్యాల రూరల్ పరిధిలోని జిల్లెల్ల, నందికొట్కూరు రూరల్ పరిధిలోని పాములపాడు, ఇస్కాల, రేవనూరు పోలీసుస్టేషన్‌లలో అనుమానితుల, నేర చరిత్ర కలిగిన వారి ఇళ్ళలో ఏకకాలంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని 43మోటారు సైకిళ్ళను సీజ్ చేశారు. గ్రామస్తులతో పోలీసులు మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై పోలీసు అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని హెచ్చరించారు.

# ఆంగ్లవిద్యపై ప్రతిఒక్కరూ పట్టుసాధించాలి

**– డిఎస్పీ రామాంజి నాయక్ – స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాన్ని ఆవిష్కరించిన డిఎస్పీ**



ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డిఎస్పీ రామాంజి నాయక్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆంగ్లము విదేశి బాష అయినప్పటికి ప్రస్తుతం కాలంలో ఇంగ్లీషు విద్య ఎంత అవసరమో అందరికి తెలుసునని, విద్యార్థులు చదువుతో పాటు ఆంగ్లములో మంచి పట్టుసాధిస్తే భవిషత్ ఉన్నతంగా ఉంటుందని డిఎస్పీ రామాంజి నాయక్ అన్నారు. ఆదివారం పుస్తక రచయిత కిరణ్ కమార్, జనసేన పట్టణ అధ్యక్షులు అరుణ్‌కమార్ డిఎస్పీ రామాంజి నాయక్‌ను కలిసి ఆయన చేతులు మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో ఆంగ్లవిద్య ఎంతో అవసరమని ఏ రంగమైన ఆంగ్ల విద్యపైనే ఆధారపడి నడుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఆంగ్లవిద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని కిరణ్ కుమార్ ఆంగ్లాన్ని సులుభంగా నేర్చుకునే విధంగా పుస్తకాన్ని తయారు చేయడం హర్షనీయం అభినందనీయమని అన్నారు. సమాజానికి తనవంతు సహాయం అందించేందుకు యువత ముందుకు రావాలని కోరారు. అనంతరం పుస్తక రచయిత కిరణ్ కుమార్, జనసేన పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రస్తుత ఆంగ్లవిద్యా విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సులభంగా ఇంగ్లీసు నేర్చుకునేలా పుస్తకాన్ని తయారు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిషత్ ఆంగ్లవిద్యపైనే ఆధారపడి ఉందన్నారు. ఉజ్వల భవిషత్ పొందాలంటే విద్యార్థులు ఆంగ్లబాషపై పట్టుసాధించాలని కోరారు. ఆంగ్లవిద్యపై ప్రత్యేకంగా తయారు చేసిన పుస్తకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోని తమ భవిషత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. త్వరలోనే విద్యార్థులకు ఈ పుస్తకాలను అందుబాటులోకి తేవడమే కాకుండా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు.

ముగిసిన ఆర్‌యూ అంతర్ కళాశాలల

# పురుషుల పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాయలసీమ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల పురుషుల పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల డీన్ శౌరీలురెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదవుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంత, వెంకటేశ్వర్లు, శివక్రిష్ణ పాల్గొన్నారు.




బహుమతులు అందజేస్తున్న దృశ్యం




# ఆటో డ్రైవర్ మృతి



మృతి చెందిన సునీల్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని సూదేపల్లి గ్రామానికి చెందిన జులపాట సునీల్‌కుమార్(22) ఆదివారం సూదేపల్లి గ్రామం నుండి వ్యవసాయ కూలీలను క్రిష్ణగిరి మండలం బాపనదొడ్డి గ్రామానికి తీసుకొని వెళ్ళి పొలంలో కూలీలను వదిలీ, అక్కడే ఆటోలో మద్యాహ్నం భోజనం చేసి విశ్రాంతి తీసుకుంటూ కూలీలు వచ్చి సునీల్‌కుమార్‌ను పలకరించడంతో ఎటువంటి స్పందన లేకపోవడంతో హుటాహుటీన కూలీలు వెల్దుర్తి పిఎస్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా, అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతం అయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో గాయపడిన రాణా ప్రతాప్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** సున్నిపెంట స్మశానం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.జూపాడు బంగ్లా మండలం తంగెడంచా గ్రామానికి చెందిన రాణా ప్రతాప్ అనే వ్యక్తి శ్రీశైలంలో ఓ హోటల్ లో పనుల నిమిత్తమై వచ్చాడు.సున్నిపెంట నుండి స్కూటీపై శ్రీశైలం వెళ్తుండగా అటకేశ్వరం కు చెందిన చెంచు గిరిజనులు నాగరాజు,నాగమ్మ లింగమ్మ అనే ముగ్గురు ఓకే బైక్ పై వస్తుండగా స్మశాన వాటిక రోడ్డుపై ప్రమాదవశాత్తు స్కూటీ బైక్ ఢీకొన్నాయి.ఈ ఘటనలో రాణా ప్రతాప్ తీవ్రంగా గాయపడగా నాగరాజుతోపాటు గిరిజన మహిళ గాయాలు పాలయ్యారు. 108 వాహనానికి సమాచారం ఇచ్చినప్పటికీ రాకపోవడంతో స్థానికులు గాయపడిన వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు డాక్టర్ ఝాన్సీ చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం రాణా ప్రతాప్‌ను ఇతర వైద్యశాలకు రెఫర్ చేశారు. గిరిజనలు గాయపడ్డారని సమాచారం తెలుసుకున్న ఐటీడీఏ ఇన్చార్జి పిఓ సురేష్ కుమార్ హాస్పిటల్ కు చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# శిథిలావస్థకు చేరిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** శిథిలావస్థకు చేరుకున్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి కోరారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు. ఎమ్మిగనూరు నుంచి కోడుమూరు వరకు రోడ్డు మరమ్మతులకు గురైందన్నారు. నిత్యం ఈరోడ్డుపై వేలాదిమంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే ఈ రహదారి ఒక్కటే మార్గమన్నారు. ఎమ్మిగనూరు–కోడుమూరు మధ్య రోడ్డు మరమ్మతులకు అవసరైమన నిధులు కేటాయించాలని లేఖలో రాసినట్లు ఆయన తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి..!



రఫిక్ ( ఫైల్ ఫోటో )

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** విద్యుత్ షాకుతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని మైనార్టీ కాలనీలో నివాసం ఉంటున్న శంషుద్దీన్ కుమారుడు రఫిక్ (24) పట్టణంలో ఓ ఇంటి దగ్గర వెల్డింగ్ పని చేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి షాక్ తగిలింది. వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే రఫిక్ మృతి చెందారు. రఫిక్ కు గత ఆరు నెలల క్రితమే వివాహమైంది. కుమారుడు మృతి చెందడంతో రఫిక్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించింది. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి – రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో జీవించాలని రౌడీషీట ర్లు, నేర చరిత్ర కలిగిన వారికి పోలీసు అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసుస్టేషన్‌లలో ఆదివారం పోలీసు అధికారులు షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వారిని పోలీసుస్టేషన్‌కు పిలిపించి వారి జీవన విధానాన్ని, చేస్తున్న పనులపై ఆరా తీశారు. పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని, షీటర్ల కదలికలను పోలీసుశాఖ గమనిస్తూ ఉంటుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.



షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సీఐ రాకేష్

సూర్య



# కన్నుల పండుగగా హరే కృష్ణ ఉత్సవం..


రష్యా నుండి వచ్చిన ఇస్కాన్ భక్తులతో ఇస్కాన్ అహోబిలం నిర్వాహకులు


నగర సంకీర్తన చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం ఆదివారం హరే రామ హరే కృష్ణసంకీర్తనతో మారుమ్రోగింది. ఇస్కాన్ అహోబిలం నిర్వాహకులు చంద్రకేశవ దాస్ ఆధ్వర్యంలో రష్యా నుండి వచ్చిన భక్తులు ఆళ్లగడ్డ పట్టణ ప్రజలతో హరే రామ హరే కృష్ణ నామ స్మరణతో నగర సంకీర్తన జరిగింది. స్థానిక అమ్మవారి శాల నుండి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు తిరిగి అక్కడి నుండి అమ్మవారి శాల వరకు నగర సంకీర్తన మరియు కార్తీక దీపోత్సవం నిర్వహించారు. హరే రామ హరే కృష్ణ రాగాన్ని ఆలపిస్తూ ఇస్కాన్ భక్తులు భక్తులు తన్మయత్వంతో మునిగిపోయారు. అనంతరం దామోదర మాస విశిష్టత మీద వరిష్ట వైష్ణవుల ప్రవచనం భక్తులు అందరి చేత యశోద దామోదరులకు నేటి దీప హారతి నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ఆళ్లగడ్డ పట్టణ సీఐ చిరంజీవి , ఎస్ఐలు షేక్ నగీనా, తిమ్మప్ప లు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి ..ఎస్ ఐ వెంకటేష్

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ ఐ వెంకటేష్ పేర్కొన్నారు ఆదివారం నంద్యాల జిల్లా ఎస్పి అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు స్థానిక పోలిస్టేషన్ లో రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకటేష్ మాట్లాడుతూమండల కేంద్రం దొర్నిపాడు మరియు మండలంలోని గ్రామాలలో రౌడీ షీటర్స్ అల్లర్లు. అలజడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతమైన జీవితాన్ని కలిగి ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఈ వెంకటేష్ రౌడీ షీటర్స్ పాల్గొన్నారు.



## నేటి నుంచి విగ్రహా ప్రతిష్ఠ మహొత్సవాలు



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని కోటగ ద్ద వీధిలో వెలసిన అత్యంత మహిమానిత్వమైన సత్యమ్మ తల్లి దేవాలయంలో విగ్రహం ప్రతిష్ఠ మహొత్సవాలు ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ నిర్వహకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 న వీరమో హన్ గురువు గారి కోలాట బృందం ఆధ్వర్యంలో శ్రీసత్యమ్మ విగ్రహ గ్రామోత్సవం, 29న మహగణపతిపూజ,కలశ స్థాపన,జలాధివాసం, యంత్రాభిషేకం, లక్ష్మి గణపతి హెూమం,దుర్గాహెూమా లు,30 నయంత్రప్రతిష్ఠ,విగ్రహ ప్రతిష్ఠ,పూర్ణాహుతి,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కావున భక్తులు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# నిరుద్యోగుల జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి- మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాలలోని పిఎస్‌సి కెవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 1వ తేదీ ఉదయం 9గంటలకు నిర్వహించే జాబ్ మేళా గోడపత్రికను రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకుని ఉద్యోగం పొంది తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఫయాజ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి మస్తాన్‌వలి, 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మారుతి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్, చాబోలు ఇలియాస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు .



# సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోండి

**– కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి**


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఐటీడీపీ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ ఐటీడీపీకి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి 15మందిని సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. కార్యకర్తలే టీడీపీకి బలమన్నారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, టూరిజం డైరెక్టర్ ముంతాజ్‌బేగం, కర్నూలు టౌన్ ప్రెసిడెంట్ నాగరాజుయాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణుడు, ఐటీడీపీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు గట్టు తిలక్, నియోజకవర్గ అధ్యక్షుడు అఖిల్, సల్మాన్‌రాజు, నాగరాజు, వీరేష్, రామాంజనేయులు, అంజుగాంధీ పాల్గొన్నారు.

## మంత్రి బీసీని కలిసిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి వర్యులు, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే బీసి.జానర్ధన్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో ఏపిఎస్ఎస్‌డిసిఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## షేక్షావలి రెడ్డిని సత్కరించిన ఎస్ డి ఆర్ విద్యా సంస్థల అధినేత కొండా రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కార గ్రహీత,శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డిని పట్టణంలోని నెరవాటి ఇండోర్ క్రికెట్ స్టేడియంలో ఎస్ డిఆర్ విద్యా సంస్థల అధినేత శనివారపు కొండారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నంద్యాల పట్టణానికి చెందిన పాఠశాల డైరెక్టర్ పురస్కార అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందని శనివారపు కొండా రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మనోహర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, చంద్ర మౌళీశ్వర రెడ్డితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు, కికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# కూచిపూడి కళకు జీవం పోస్తున్న కరిముల్లా

**– నాట్యమయూరి అవార్డు గ్రహీత**
**– శాస్త్రీయ నాట్య రంగానికి విశిష్ట సేవలు**

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** కృష్ణాజిల్లా కూచిపూడి అనే గ్రామంలో నుంచి ఉద్భవించిన శాస్త్రీయ నాట్యం కూచిపూడి నృత్యం. అలాంటి శాస్త్రీయ కూచిపూడి నృత్యానికి కర్నూలు జిల్లాకు చెందిన కరిముల్లా కళాకారుడు ఈ రంగంలో రాణిస్తున్నాడు. స్పష్టమైన కేశలంకరణ, గజ్జల సవ్వడులతో కూచిపూడి నృత్యం చేస్తూ శాస్త్రీయ నాట్య కళకు జీవం పోస్తున్నాడు. సంప్రదాయ కూచిపూడి నృత్యంలో రాణిస్తూ అనేక ప్రదర్శనలు ఇస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటూ అవార్డులు పొందుతున్నారు. కరిముల్లా కూచిపూడి నృత్యానికి మెచ్చిని గుంటూరు కళానిలయం ఆయనకు నాట్యమయూరి అవార్డును కూడా అందజేసింది. కరిముల్లాను చిన్నప్పటి నుంచే శాస్త్రీయ నాట్యం పట్ల ఎంతో మక్కువ ఉండేది. దీంతో చిన్నప్పటి నుంచే శాస్త్రీయ నాట్యం సాధన చేస్తూ పట్టు సాధించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అనేక ప్రదర్శనలు చేశారు. తెలుగు ఎంఏ చేసిన కరిముల్లా వివిధ ప్రాంతాల్లో కూచిపూడి ప్రదర్శనలు ఇచ్చారు. ఎంతోమందికి కూచిపూడిలో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు వెయ్యిమందికిపైగా శిక్షణ ఇచ్చారు. కరిముల్లా మొదట్లో ఎన్నో అటుపోట్లను ఎదుర్కొన్నారు. అయినా వాటిని అధిగమిస్తూ కూచిపూడి నృత్యానికి తన జీవితాన్ని అంకితం చేశారు. ఎన్నో ప్రదర్శలు ఇచ్చిన కరిముల్లా ఎంతో మందిప్రముఖులచేతుల మీదుగా అవార్డులు, రివార్డులు అందుకున్నారు. తాను జీవించింత కాలం కూచి పూడి కళను అందరికీ అందిస్తానని చెబుతున్నారు.



కూచిపూడి నృత్య భంగిమాల్లో కరిముల్లా




ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న దృశ్యం (ఫైల్‌ఫోటోస్)


కూచిపూడి నృత్య భంగిమాల్లో కరిముల్లా

# మహానందీశ్వరుని సన్నిధిలో కర్నూలు జెసి పూజలు


మహానంది క్షేత్రంలో జెసికి ఆశీర్వదిస్తున్న వేద పండితులు

మహానంది, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆదివారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఏఈఓ మధు, ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు. వీరి వెంట తహశీల్దార్ రమాదేవి, ఆర్ఐ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## చిన్న వ్యాపారస్తుల ప్రయోజనాలు సానుకూల దృక్పథంతో పరిశీలిస్తాం



నంద్యాల టౌన్ మేజర్ న్యూస్: నంద్యాలలో చిరు వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల సమస్యలు సానుకూల దృక్పథంతో పరిశీలించి వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రయోజనాలు కాపాడుతామని మంత్రి ఫరూక్ అన్నారు.నంద్యాల చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ను కలిసి కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి రక్షణ చట్టం 2014 ( స్ట్రీట్ వెండర్స్ ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్లీ హుడ్, రేగ్యులేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్ యాక్ట్ 2014) ప్రతిని అందజేసి చిన్న వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల ప్రయోజనాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్ట పరిధిలో టౌన్ వెండిగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.మంత్రి ఫరూక్ స్పందిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో చిరు,వీధి వ్యాపారస్తుల జీవనోపాధి దెబ్బతినకుండా వారి ప్రయోజనాలను కాపాడడానికి సానుకూల దృక్పథంతో సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చిన్న ,వీధి వ్యాపారస్తులు కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన బాధ్యత వారి మీద ఉందన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున డాక్టర్ రవి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన అస్మిత రగ్బీ మహిళా లీగ్ పోటీలు



విజేతలకు చెక్కును అందజేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : మహిళలు రగ్బీ సాధన చేస్తుంటే యుద్ధానికి సిద్ధమైనట్లేనని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం సాయంత్రం నంద్యాల ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అస్మిత రగ్బీ ముగింపు కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ ర గ్బీ క్రీడ ఇతర క్రీడలతో పోలిస్తే భిన్నంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి క్రీడను మహిళలు ఆడటం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం మొదటి స్థానం సంపాదించిన గుంటూరు జిల్లా మహిళా జట్టుకు బంగారు పతకంతో పాటు రూ.50 వేలు చెక్కును ఎంపీ అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన పశ్చిమ గోదావరి, మూడవ స్థానంలో నిలిచిన నంద్యాల ఆర్జీఎం జట్టులకు సిల్వర్ మెడల్స్‌తో పాటు రూ.30 వేలు, రూ.20 వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఎం కళాశాల డైరెక్టర్ అశోక్, ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నంద్యాల ఇన్‌చార్జీలు నిమ్మకాయల సుధాకర్, కొండెపోగు చిన్నసుంకన్న, స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులు చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# నవంబర్ 5న మందకృష్ణమాదిగ కర్నూల్ జిల్లాకు రాక

వెల్దుర్తి, మేజర్‌న్యూస్: 2024 నవంబర్ 5వ తేదిన కర్నూలు నగరంలోని మౌర్య హోటల్ పరిణయ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయబోయే కర్నూలు ఉమ్మడి జిల్లా సమావేశానికి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ జిల్లాకు వస్తున్నారని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్‌మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు నాయకంటి దేవరాజుమాదిగ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్‌మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కావున కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాలో ఉండే 14 నియోజకవర్గాల నుండి ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు వేలాది సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు పసుల దేవదానంమాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు నాయకంటి గిద్దయ్యమాదిగ, ఎర్రబజారుమాదిగ, బజయ్యమాదిగ, హరిమాదిగ, పసుల సురేంద్రమాదిగ, సౌలురాజుమాదిగ, బజారుమాదిగ, అయ్యస్వామిమాదిగలు పాల్గొన్నారు.



# శ్రీ మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..


వైద్య శిబిరంలో పాల్గొన్న మార్కండేయ యూత్ సభ్యులు

ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్: కంటి చూపు కాపాడుకునేందుకు నిర్ణీత సమయాల్లో పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించాలని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల వైద్యులు నాగవంశీ పేర్కొన్నారు.పట్టణంలో స్థానిక పద్మశాలి కళ్యాణమండపంలో శ్రీ మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 100 మందికి పైగా ఉచిత కంటి వైద్య పరీక్షలతో పాటు వారికి కావలసిన మందులనుకూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, యూత్ సభ్యులుమాట్లాడుతూ కంటికి వచ్చే సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. కంటి ఆపరేషన్ కొరకు 15 వేలు విలువచేసే ఎస్ఐసిఎస్ ఆపరేషన్ను కేవలం ఎనిమిది వేలకు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే 25 వేల విలువచేసే టోపికల్ ప్యాకో లేజర్ ఆపరేషన్ కేవలం 15 వేలకే చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, రానున్న రోజుల్లో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు పోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేయ స్వామి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు.. ఆళ్లగడ్డ డి.ఎస్.పి


దుకాణాలను తనిఖీ చేస్తున్న డీఎస్పీ

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్: ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రానున్న దీపావళి పర్వదినాన్ని ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో ఏర్పాటుచేసిన బాణాసంచా, క్రాకర్స్ దుకాణాలను డి.ఎస్.పి రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణ లైసెన్సులను, స్టాకు నిలువలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులు బాణాసంచా కొనుగోలుకు వచ్చినప్పుడు ప్యాకుల మీద ఉండే ఎమ్మార్పీ ధరలకు విక్రయించకుండా డిస్కౌంట్ ధరలకు విక్రయించాలని డీఎస్పీ రవికుమార్ దుకాణ నిర్వాహకులకు సూచించారు. జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బాణాసంచా విక్రయ దారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆళ్లగడ్డ ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ ప్రదేశంలో మాత్రమే స్టాల్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా లైసెన్సులను కలిగి ఉండాలని, లైసెన్సులు లేకుండా టపాకాయలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రవి కుమార్ హెచ్చరించారు. బాణాసంచా కాల్చేటప్పుడు శబ్ద కాలుష్యం ఉండరాదన్నారు. దుకాణదారులు నీరు, ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలని, విద్యుత్ సౌకర్యాన్ని కూడా తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ వివరించారు.

# ఆదోనిలో ఉత్సాహంగా టిడిపి సభ్యత్వ నమోదు


టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో ఉమాపతినాయుడు

ఆదోని టౌన్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదోనిలో ఉత్సాహ వాతావరణంలో కొనసాగుతుంది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుతో.. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక వాల్మీకి నగర్,చిన్నశక్తి గుడి ప్రాంతాలలో టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సాకరే మారుతిరావులు పాల్గొన్న కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే ఎంతో క్రమశిక్షణ గల పార్టీ అని టీడీపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. రూ. 100లతో సభ్యత్వ నమోదు చేసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా అదేవిధంగా పార్టీ శ్రేణుల కుటుంబసభ్యులకు విద్య, వైద్యానికి ఆర్థిక సహాయం వంటివి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కల్పించారని చెప్పారు. ఆదోని నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ ఇంచార్జ్ మీనాక్షినాయుడుతో పాటు టిడిపి పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి కార్యకర్తలకు అండగా ఉంటున్నారని తెలిపారు. ఆదోని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మద్దతుదారులు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకోవాలని పార్టీ శ్రేణులకు ఉమాపతినాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి వెంకటేష్, బాబులు, ఈరన్న, లక్ష్మన్న, వెంకటేష్, కాశి, జయరాం, నాగరాజ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ 49వ వైద్య ఉచిత వైద్య శిబిరం


వృద్ధుడికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ నిర్వహించిన 49వ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్, విద్యాసంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ దస్తగిరిరెడ్డి తెలిపారు. ఆదివారం సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ నంద్యాల, కర్నూలు పట్టణానికి చెందిన అనుభవం కలిగిన డాక్టర్లతో వైద్య శిబిరంలో రోగులను ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామని అన్నారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు ఉచిత భోజనం ఏర్పాటు చేశామని చెప్పారు. ఈశిబిరంలో 1400మంది రోగులు పాల్గొనగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. డైరెక్టర్ షెక్షావలిరెడ్డి మాట్లాడుతూ మా అబ్బ జ్ఞాపకార్థం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ పేరును మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో పాల్గొనే వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఖరీదైన మందులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగర్, మోకాళ్ళ నొప్పులు, కంటి వ్యాధులు, ఊపిరితిత్తులు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CALENDAR

**క్యాలెండర్**

భూమి సూర్యుని చుట్టూ ఒకసారి తిరగడానికి 365 రోజుల 5 గంటల 48 నిమిషాలు పడుతుంది. అంటే సంవత్సరానికి 365 రోజుల 5 గంటల 48 నిమిషాలు పడుతుంది. అంటే సంవత్సరానికి 365 రోజులు తీసుకుంటే సుమారుగా రోజులో 1/4 అంటే (నాలుగవ వంతు) తక్కువ వస్తుంది. లీపు సంవత్సరములో 366 రోజులు ఉంటాయి. ప్రతి 4 సంవత్సరాలకు ఒకసారి లీప్ సంవత్సరం వస్తుంది. కాబట్టి 1/4×4=1 రోజు ఎక్కువ అంటే 366 రోజులు ఉంటాయి.

- ప్రతి శతాబ్దమును 400చే భాగించబడితే దానిని లీప్ సంవత్సరం అంటారు.
- క్యాలెంటర్ సమస్యలను సాధించుటకు ఈ క్రింది విషయాలను గుర్తుంచుకోవాలి.
- ప్రతి సాధారణ సంవత్సరంలో 365 దినములు ఉంటాయి. వీటిలో 52 వారాలు పోనూ ఒకరోజు మిగులుతుంది. దీనినే Odd day అంటారు.
- 365/7= శేషము 1మిగులుతుంది.
- లీప్ సంవత్సరములో 366 రోజులుంటాయి. అంటే 52 వారాలు, 2 మిగులు రోజులు. ఫిబ్రవరి నెలలో 29 రోజులుంటాయి. 2 ఆడ్ డేస్ ఉంటాయి.
- ప్రతి 100 సంవత్సరాలలో 76 సాధారణ సంవత్సరాలు+24 లీప్ సంవత్సరాలు ఉంటాయి.
- ప్రతి 100 సంవత్సరాలలో సాధారణ సంవత్సరాలు 76. అంటే 76×52 వారాలు, లీప్ సంవత్సరాలు 24
- అంటే 24×2 దినములు=48 దినములు.
  = (76+24) 52 వారములు +(76+48) దినములు.
  = 100 సంవత్సరరములలో 5 ఆడ్ దినములు ఉంటాయి.
- 200 సంవత్సరములలో 5×2=10 దినములు
  = 1 వారము+3 దినములు=3 ఆడ్ డేస్
- 300 సంవత్సరాలలో 5×3=15 దినములు
  = 2 వారములు+1 దినము =1 ఆడ్ డే
- 300 సంవత్సరాలలో 5×3=15 దినములు
  = 2 వారములు+1 దినము =1 ఆడ్ డే
- 400 సంవత్సరాలలో 5×1+1=21 దినములు
  = 3 వారములు+0 దినము ఆడ్ డే
- ఇదే విధముగా 800,1200,1600,2000 సంవత్సరము 'సున్నా' ఆడ్ దేను కలిగి ఉండును. అంటే ప్రతి 400 సంవత్సరానికి అదే రోజు పునరావృతము అవుతుంది.
- లీప్ ఇయర్ 2024 - ఫిబ్రవరి 29ని లీప్ సంవత్సరము అని ఎందుకు పిలుస్తారు?
- గ్రెగోరియన్ కాలెండర్ ప్రకారము ఫిబ్రవరి 29వరోజు సంవత్సరములో 60వ రోజు అవుతుంది. సంవత్సరం పూర్తి కావడానికి ఇంకా 305 రోజులు మిగిలి ఉన్నాయి. ఫిబ్రవరి 29వ తేదీన దేశ, ప్రపంచ చరిత్రలో ఎన్నో ముఖ్యమైన ఘట్టాలు నమోదు అయినాయి. ఫిబ్రవరి 29వ తేదీన పుట్టినవారు ప్రతి సంవత్సరము పుట్టినరోజు జరుపుకోలేరు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి మాత్రం పుట్టినరోజు జరుపుకుంటారు.
- పోటీ పరీక్షలలో క్యాలెండర్‌కి సంబంధించిన ప్రశ్నలకు సులభంగా సమాధానం రాయాలంటే కొన్ని కోడ్స్‌ను జాగ్రత్తగా గుర్తు పెట్టుకోవాలి.

| నెల | - కోడ్ |
|---|---|
| జనవరి | - 0 |
| ఫిబ్రవరి | - 3 |
| మార్చి | - 3 |
| ఏప్రిల్ | - 6 |
| మే | - 1 |
| జూన్ | - 4 |
| జులై | - 6 |
| ఆగష్టు | - 2 |
| సెప్టెంబరు | - 5 |
| అక్టోబరు | - 0 |
| నవంబరు | - 3 |
| డిశెంబరు | - 5 |

| శతాబ్దం | - కోడ్ |
|---|---|
| 1600 -1699 | - 6 |
| 1700-1799 | - 4 |
| 1800-1899 | - 2 |
| 1900-1999 | - 0 |
| 2000-2099 | - 6 |
| 2100-2199 | - 4 |
| 2200-2299 | - 2 |
| 2300-2399 | - 0 |
| 2400-2499 | - 6 |
| 2500-2599 | - 4 |

- వారము కోడ్ తెలుసుకోవాలంటే ఇలా చేయాలి.
  ఇచ్చిన ప్రశ్నలో
  తేదీ+సంవత్సరము+సంవత్సరములో లీప్ సంవత్సరాల సంఖ్య+నెలకోడ్+శతాబ్దం కోడ్ పైన తెలిపిన అంశాల మొత్తమును 7చే భాగించగా వచ్చిన శేషము వారము కోడ్ తెలుపును.
  శేషము
- 0 అయితే ఆదివారము
- 1 అయితే సోమవారము
- 2 అయితే మంగళవారము




- 3 అయితే బుధవారము
- 4 అయితే గురువారము.
- 5 అయితే శుక్రవారము
- 6 అయితే శనివారము.... ఇలా తీసుకోవాలి.

ఇపుడు కాలెండర్‌కి సంబంధించి ప్రశ్న జవాబులు చాలా సులభతరమైన పద్ధతిలో మీముందు ఉంచుతున్నాము.

**1. 30-10-1976 కాలెండర్ ప్రకారము ఏ వారము అవుతుంది?**

ఎ. శుక్రవారము బి. ఆదివారము
సి. సోమవారము డి. శనివారము

జవాబు : మొదటగా తేదీని, సంవత్సరాన్ని కలవాలి. 30+76=106. అంటే సంవత్సరములో చివరి రెండు అంకెలు మాత్రమే తీసుకోవాలి.

1976లో 76 చివరి రెండు అంకెలు.

తరువాత 76లో ఎన్ని లీప్ సంవత్సరాలు ఉన్నాయో కనుక్కోవాలి. 4 సంవత్సరాలకు ఒకసారి మాత్రం లీప్ ఇయర్ వస్తుంది. 76 ని 4తో భాగిస్తే మొత్తం 19 లీప్ సంవత్సరాలు వచ్చాయి. తరువాత నెల కోడ్ తీసుకోవాలి.

అక్టోబరు నెల కోడ్=0.

తరువాత శతాబ్దం కోడ్ తీసుకోవాలి. 1976 సంవత్సరము 1900-1999 మధ్యలో వస్తుంది. కాబట్టి 1900-1999 కోడ్=0.

ఇప్పుడు అన్ని అంశాలను కూడాలి.

తేదీ+సంవత్సరము+సంవత్సరములోలీప్ సంవత్సరాల సంఖ్య+నెలకోడ్+శతాబ్దం కోడ్
=30+76+19+0+0=125

- చివరగా వారము కనుక్కోవాలి. కావున 125ను 7 చే భాగించగా వచ్చిన శేషమును తీసుకోవాలి.
- 125÷7=శేషము 6.
- వారముల కోడ్‌లో 6 అనేది శనివారము సూచిస్తుంది. కావున 30-10-1976 శనివారము అవుతుంది.

**2. ఒక నెలలో 7వ రోజు శుక్రవారానికి 3 రోజుల ముందు అయినపుడు అదే నెలలో 19వ రోజు ఏ వారం అవుతుంది?**

ఎ. సోమవారము బి. ఆదివారము
సి. శుక్రవారము డి. బుధవారము.

జవాబు : ఇక్కడ జాగ్రత్తగా ఆలోచించాలి.

- శుక్రవారమునకు 3 రోజుల ముందు 7వరోజు మంగళవారము. అంటే నెలలో

| | |
|---|---|
| బుధవారము | - 1వ రోజు |
| గురువారము | - 2వ రోజు |
| శుక్రవారము | - 3వ రోజు |
| శనివారము | - 4వ రోజు |
| ఆదివారము | - 5వ రోజు |
| సోమవారము | - 6వ రోజు |
| మంగళవారము | - 7వ రోజు |

- ఇదే విధంగా 14వ రోజు కూడా మంగళవారము అవుతుంది. ఇపుడు లెక్క ప్రకారము 19వ రోజు

| | |
|---|---|
| 15 | - బుధవారము |
| 16 | - గురువారము |
| 17 | - శుక్రవారము |
| 18 | - శనివారము |

- 19వ రోజు ఆదివారము అవుతుంది.
  సమాధానము (బి) ఆదివారము అవుతుంది.

**3. ది.15-8-1947 ఏ వారము అవుతుంది?**

ఎ. శుక్రవారము బి. శనివారము
సి. ఆదివారము డి. సోమవారము

జవాబు : మొదటగా తేదీని సంవత్సరాన్ని కలపాలి.

- 1947లో చివరి 47ని మాత్రమే తీసుకోవాలి.
  15+47=62
- 62లో ఎన్ని లీప్ సంవత్సరాలు ఉన్నాయో కనుక్కోవాలి. 47ను 4చే భాగిస్తే లీప్ సంవత్సరాల సంఖ్య వస్తుంది.
- 47/4=11, 3 శేషము. శేషమును తీసుకోకూడదు. 11 లీప్ సంవత్సరాలు. నెల కోడ్ 2.
  శతాబ్దం కోడ్ 0. ఇపుడు అన్ని అంశాలను కలపాలి.
  తేదీ+సంవత్సరము+సంవత్సరములోలీప్ సంవత్సరాల సంఖ్య+నెలకోడ్+శతాబ్దం కోడ్
  =15+47+11+2+0=75.
- వారము కోసం 75ను 7చే భాగించాలి. 75/7 భాగంచగా శేషము 5 వస్తుంది.
- వారాల కోడ్‌లో శేషము 5 శుక్రవారము అవుతుంది.
  జవాబు (ఎ) = శుక్రవారము.

**4. 26-1-1950 ఏ వారము అవుతుంది?**

ఎ. ఆదివారము బి. శనివారము
సి. సోమవారము డి. గురువారము.

జవాబు : మొదట తేదీని, సంవత్సరాన్ని కలపాలి.
=26+50=76

- 50/4 చేయగా లీప్ సంవత్సరాల సంఖ్య వస్తుంది. 12 లీప్ సంవత్సరాలు వచ్చాయి.
- జనవరి నెల కోడ్=0
- శతాబ్ద కోడ్ 0
- ఇపుడు అన్ని అంశాలను కూడాలి.
  తేదీ+సంవత్సరము+సంవత్సరములోలీప్ సంవత్సరాల సంఖ్య+నెలకోడ్+శతాబ్దం కోడ్
  =26+50+12+0+0=88
- వారం కోడ్ కోసం మొత్తమును 7చే భాగించాలి. 88/7=12, 4 శేషము.
  జవాబు : (డి) గురువారము.

**5. 4-4-1988 ఏ వారము అవుతుంది?**

ఎ. శుక్రవారము బి. గురువారము
సి. సోమవారము డి. మంగళవారము

జవాబు : తేదీ, సంవత్సరాన్ని కలపాలి.
4-4-1988లో 4+88=92.

- 88ని 4 చే భాగిస్తే లీప్ సంవత్సరాల సంఖ్య వస్తుంది. 88/4=22 లీప్ సంవత్సరాలు.
- ఏప్రిల్ నెల కోడ్ 6
- శతాబ్దం కోడ్ 0.
- తేదీ+సంవత్సరము+సంవత్సరములో లీప్ సంవత్సరాల సంఖ్య+నెలకోడ్+శతాబ్దం కోడ్
  =4+88+22+6+0=120
- ఇపుడు వారం కోసం 120ని 7 చే భాగంచగా 7 వస్తుంది. కావున
  జవాబు (సి) సోమవారము.

**6. 1-8-1980 ఏ వారము అవుతుంది?**

ఎ. సోమవారము బి. శుక్రవారము
సి. ఆదివారము డి. గురువారము

జవాబు : ఇచ్చిన సంవత్సరము 1-8-1980 తేదీని సంవత్సరాన్ని కలపాలి.
=1+80=81

- ఇచ్చిన సంవత్సరాన్ని 4చే భాగిస్తే లీప్ సంవత్సరాలు వస్తాయి.
- 80/4=20 లీప్ సంవత్సరాలు
- ఆగష్టు నెల కోడ్ 2
- శతాబ్దం కోడ్ 0
- తేదీ+సంవత్సరము+సంవత్సరములో లీప్ సంవత్సరాల సంఖ్య+నెలకోడ్+శతాబ్దం కోడ్
  =01+80+20+2+0=103
- వారం కోడ్ కోసం 103ను 7 చే భాగించగా శేషము 5 వస్తుంది. కావున
  జవాబు (బి) శుక్రవారము.


**7. ఈ రోజు మంగళవారము అయితే 17 రోజుల తరువాత ఏ వారం వస్తుంది?**

ఎ. శుక్రవారము బి. సోమవారము
సి. శనివారము డి. ఆదివారము

జవాబు : ఇచ్చిన లెక్కలో 17 రోజుల తర్వాత వారం అంటే

- 2 వారాలు + 3 రోజుల తర్వాత
- ఒక వారానికి 7 రోజులు
- ఈ రోజు మంగళవారము అయితే
- మళ్ళీ వచ్చే వారం కూడా మంగళవారము - 8వ రోజు
- మళ్ళీ వచ్చే వారం కూడా మంగళవారము - 15వ రోజు
  16వ రోజు బుధవారము,17వ రోజు గురువారము.
  లెక్క ప్రకారం 17 రోజుల తరువాత వారం శుక్రవారము
  జవాబు (ఎ) శుక్రవారము.

Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu.



# సమస్యలకు నిలయం నౌలకల్ ఉన్నత పాఠశాల



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని నౌలకల్ గ్రామంలోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. ముఖ్యంగా ఈ పాఠశాల నందు నాలుగు తరగతి గదులున్నాయి. అయితే ఈపాఠశాలనందు చదువుతున్న విద్యార్థులకు సరైన గదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాలనందు ఆటలు ఆడు కోవడానికి విశాల మైన స్థలం ఉన్నప్పటికీ అందులోపిచ్చిగడ్డి మొక్కలు చాటున విషసర్పాలు తిరుగు తున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలిపారు. అలాగే పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో పిల్లలు ఆటలు ఆడుకోవల్లన్న అనేక ఇబ్బందులకు గురవుతున్నాట్లు వారు చెప్పారు. పాఠశాలకు విద్యార్థులు వెళ్ళలన్న పోవలన్న ఒక కిలో మీటరు దూరం వరకు నడుచుకుంటూ వెళ్లి పోవాల్సందేనని స్థానికులు చెబుతున్నారు. వేసవి . వర్షాకాలంలో విద్యార్థులకు మరింత ఇబ్బందుకరింగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు. అధికారులు స్పందించి పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డిఆధ్వర్యంలో శ్రీ చక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాతారమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజల అభ్యున్నతి కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు కొందరు నిరుపేదలు గుండె సంబంధిత వ్యాధులను చూపించుకోవడానికి ఆర్థిక పరిస్థితి లేనివారికి వైద్యశిబిరం అందుబాటులోఉంటుందని కాతా అన్నారు. అనంతరం డాక్టర్లు షఫీ, రామాంజి,మాట్లాడుతు ఉచిత వైద్యం ఆధార్ కార్డుతో ఉంటే చాలు ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని డాక్టర్లు అన్నారు. డాక్టర్ షఫీ బిహెచ్ఎంఎస్, డాక్టర్ రామంజి కార్డియాలజీ, వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే శ్రీ చక్ర హాస్పిటల్ వస్తే పూర్తి వైద్యం అందిస్తామని వైద్యులు తెలిపారు. కంటి మరియు గుండె వ్యాధులతో పాటుసాధారణ రోగ నిర్ధారణ మరియు బీపీ, షుగర్సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మందులను అందజేశారు. కొంతమంది ని మెరుగైన



ఉచిత వైద్య శిబిరానికి హాజరైన వైద్యులు

చికిత్స కోసం శ్రీచక్రహాస్పిటల్కు రెఫర్ చేశారు. దంత వైద్యులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, మిడుతూరు ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ ఎం ఎం భాష. డాక్టర్ గిడ్డయ్య, శ్రీ చక్ర హాస్పిటల్ సిబ్బంది. మోహన్ టెక్నీషియన్ మేనేజర్ కిరణ్ కుమార్,సురేంద్ర, నర్సింగ్ అసిస్టెంట్ రాణి ,సుజాత, టిడిపి నాయకులు గుండం సర్వోత్తమ్ రెడ్డి, రామానాయుడు చాఖర్ వలి ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ భాష ,చాంద్ బాషా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండ సిపిఐ పార్టీ

**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా సిపిఐ పార్టీ నిరంతరం ఉద్యమిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. ఆదివారం ఓర్వకల్ మండలంలో కర్నూల్ నగర సిపిఐ రాజకీయ సైతాన్తిక శిక్షణా తరగతులు రెండవ రోజు నగర సహాయ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1952 డిసెంబర్ 26న భారతదేశంలో పురుడు కోసం సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్టమొదట తీర్మానించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. భారతదేశంలో అసమానతలు లేని సమాజం కోసం కులం మతం నేను కార్పొరేట్ కంపెనీల దోపిడీ లేనటువంటి కార్మిక వర్గ రాజ్యమైన సోషల్ నిజమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. నేడు నరేంద్ర మోడీ




ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశ సంపదనంతా దోచిపెడుతున్నాయని ఆ సంపదను దేశ ప్రజలకు తిరిగి పంపిణీ చేయడం కోసం సిపిఐ పార్టీగా ఉద్యమ నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం సిపిఐ కర్నూల్ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ ఓర్వకల్లు మండల కార్యదర్శి ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో లయన్స్ సేవా సంస్థ ప్రాంతీయ సమావేశం




లయన్స్ జోనల్ సమావేశంలో ప్రసంగిస్తున్న జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల లో ఆదివారం స్థానిక జె వి సి ఫంక్షన్ హాల్లో నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ సమావేశం, సేవా కార్యక్రమాల పై కార్య శాల నిర్వహించారు. లయన్స్ సేవా సంస్థ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రాంతీయ చైర్మన్ డాక్టర్ రాహుల్, ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతు లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని, సేవా తత్పరత కల వ్యక్తులను గుర్తించి లయన్స్ సేవా సంస్థలో సభ్యులుగా చేర్పించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని కోరారు. నంద్యాల, బెతెంచర్ల, డోన్ లయన్స్ క్లబ్ నాయకులు, సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో సేవా తత్పరత గురించి డాక్టర్ గెలివి సహదేవుడు, నాయకత్వ లక్షణాల గురించి డాక్టర్ రవికృష్ణ, లయన్స్ సేవాసంస్థ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి డాక్టర్ రాహుల్, సేవా కార్యక్రమాల నివేదిక సమర్పించే విధానం గురించి రవి ప్రకాష్, అంతర్జాతీయ లయన్స్ ఫౌండేషన్ కార్యక్రమాల పై భవనాశి నాగ మహేష్, నూతన సభ్యత్వం పెంచడానికి చేపట్టాల్సిన చర్యలపై పెసల శ్రీకాంత్ ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగ రాజు, బేతంచర్ల అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి,రాఘవేంద్ర రాజు, కోశాధికారి మనోహర్ రెడ్డి , నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలి

**కర్నూలు టౌన్, మేజర్న్యూస్:**

భక్తకనకదాసు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట అధ్యక్షుడు గుడిసె శివన్న, ప్రధాన కార్యదర్శి ఎంకె. రంగస్వామి, మహిళా అధ్యక్షురాలు శ్రీలీలమ్మ, కె.సి.నాగన్న, తవుడు శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు ఆదివారం పెనుగొండలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలైనా తిరుపతి, శ్రీశైలం, మహానంది, విజయవాడ, విశాఖపట్నంలో కనకదాసు భవనాలను నిర్మించాలని కోరారు.

## కర్నూలు రాష్ట్రంలో స్పోర్ట్స్ క్యాపిటిల్గా ఏర్పడుతుంది




టీషర్టులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:** క్రీడాకారులను ప్రోత్సహిస్తే రాష్ట్రంలో కర్నూలు స్పోర్ట్స్ క్యాపిటల్గా ఏర్పడుతుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్శర్మ అన్నారు. నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో సిలంబం శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నవంబర్ నెలలో జరిగే ఛాంపియన్షిప్ పోటీలకు వెళ్తున్న 11మంది క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేశారు. అనంతరం శంకర్శర్మ మాట్లాడతూ మార్షల్ ఆర్ట్స్ చిన్నారులకు ఎంతో మంచిదన్నారు. మార్షల్స్ ఆర్ట్స్ వల్ల అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. చిన్నారులను సెల్ఫోన్లను దూరంగా ఉంచాలన్నారు. క్రీడాకారులు పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పంపిణీ చేశారు.

# మార్షల్ఆర్ట్స్ శిక్షణ తప్పనిసరి




బెల్టులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:** మార్షల్ ఆర్ట్స్ను తప్పనిసరిగా నేర్చుకోవాలని 2వవార్డు కార్పొటర్ అబ్దుల్ లతీఫ్ అన్నారు. నగరంలోని కొండారెడ్డిబురుజు సమీపంలో ఉన్న పార్క్ కాంప్లెక్స్లో ఆదివారం తైక్వాండో బెల్ట్ గ్రేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతపాటు క్రీడల్లో సాధన చేయాలన్నారు. అప్పుడే ఆరోగ్యవంతంగా, చురుకుదనంగా ఉంటారన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా క్రీడలు సాధన చేయాలన్నారు. అనంతరం క్రీడాకారులకు బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, మాస్టర్లు, సీనియర్ శిక్షకుడు టి.వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నందిని అశ్విని, అజయ్, విశ్వాస్రావు, మల్లేష్, అఖిల్, సాయి పాల్గొన్నారు.

# నేటి నుంచి మేరీ మాత మహోత్సవాలు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండల కేంద్రంలో నేటి నుంచి సకల జనుల మాత మహోత్సవాలు నిర్వహించనున్నట్లు పాస్టర్ ఆనంద్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పతాకావిష్కరణ జపమాల దివ్యబలి పూజ,ఉప్పలదడియ విచారణ గురువులు దుప్పలపూడి మధుబాబు ఆధ్వర్యంలో జరుగునని 29వ తేదీ మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు జపమాల దివ్యబల్లి పూజ జూపాడుబంగ్లా విచారణ గురువులు లోక దళ్ బాల యేసు ఆధ్వర్యంలో 30వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల నుండి బాల యేసు దేవాలయం నుండి దేవ మాత స్వరూపంతో పురవీధుల గుండా సకలజనుల మాత దేవాలయం వరకు భక్తి శ్రద్ధలతో ఊరేగింపు జరుగుతుందని తెలిపారు.

# ఇనగండ్లలో గ్రావెల్ పనులు పూర్తి

**సి.బెలగల్ ,మేజర్ న్యూస్ :** మండలంలో పల్లె పండుగ కార్యక్రమము ద్వారా అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. భూమిపూజ చేసిన పనులకు నిధులను కేటాయించి వెంటనే పనులు ప్రారంబించాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. అందులో భాగంగా మండలంలో ఇనగండ్ల గ్రామంలో మండల అధికారులచే



గత వారం భూమిపూజ చేసిన పలు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ మొదలు పెట్టడం జరిగింది. గ్రామంలో మూడు సిసి రోడ్లకు ముందుగా గ్రావెల్ (ఎర్ర మట్టి) పనులను ప్రారంభించి పూర్తి చేశారు. మండలంలో ఇంకా పల్లె పండుగ పనులు ప్రారంభం కాలేదు, వీలైనంత త్వరగా పనులను మొదలు పెట్టి పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని ఆర్. ఆర్ ఫంక్షన్హాల్లో పందిర్ల లింగమ్మ సుబ్బక్రిష్ణ ఏకైక పుత్రుడు సతీష్ , హేమలతల వివాహానికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



సూర్య

సోమవారం | 28 అక్టోబరు 2024

# వారంలో మూడు రోజులు మాత్రమే..

ఉల్లి క్రయ,విక్రయాలకు అనుమతి



మార్కెట్‌లో ఉల్లిగడ్డలు నిల్వ ఉంచిన దృశ్యం( ఫైల్‌ఫోటో)

**కర్నూలు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వారంలో మూడు రోజులు మాత్రమే ఉల్లికి క్రయవిక్రయాలకు అనుమతిస్తున్నట్లు కర్నూల్ మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి ఆర్. జయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారంవ్యవసాయ మార్కెట్ కమిటీ, కర్నూలు కార్యాలయములో కడప ప్రాంతీయ మార్కెటింగ్ సంయుక్త సంచాలకులు సి.రామాంజనేయులు, కర్నూలు మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్. జయలక్ష్మీ సమక్షములో కమీషన్ ఏజెంట్లు మరియు వ్యాపారస్థుల తోసమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో సోమవారము, బుధవారము మరియు శనివారములు మాత్రమే ఉల్లి గడ్డల పంట ఉత్పత్తులను క్రయవిక్రయానికి అనుమతించబడునన్నారు. మంగళవారము, శుక్రవారం వారము మాత్రమే ఇతర పంట ఉత్పత్తులను క్రయవిక్రయానికి అనుమతించబడునని తెలిపారు. రైతు సోదరులు తమ పంట ఉత్పత్తులను రాత్రి 12.00 గంటల నుండి ఉదయం 8.00 గంటల వరకు మాత్రమే యార్డు లోపలికి క్రయవిక్రయానికి అనుమతించబడునని తెలిపారు.

# మైనార్టీలకు సబ్ ప్లాన్ ప్రకటించాలి

– రాష్ట్ర స్థాయి సదస్సులో ఆల్‌మేవ డిమాండ్




మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మైనార్టీలకు సబ్ ప్లాన్ ప్రకటించి నాలుగు శాతం రిజర్వేషన్లు కాపాడి, ఓబిసిలో కలపాలని, అలాగే వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ యాక్ట్‌ను వ్యతిరేకించాలని అల్‌మేవ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక నేషనల్ పిజి కళాశాలలో అల్‌మేవ రాష్ట్రస్థాయి సదస్సు ఘనంగా జరిగింది. వివిధ జిల్లాల నుంచి సుమారు 400 మంది సభ్యులు పాల్గొన్నారు. అల్‌మేవ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హుసేన్, రాష్ట్ర అధ్యక్షులు డా. ఫారూక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానీ బాష, నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు అబులైస్, జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ పాష, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి సలీం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతంగా నిర్వహించారు. సమావేశానికి న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపి డా. బైరెడ్డి శబరిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ముస్లింలు, క్రైస్తవులు తీవ్ర వివక్షకు గురవుతున్నారన్నారు. మతతత్వవాదుల దాడులు పెరిగిపోయాయని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి లాంటి చట్టాలను మైనార్టీలకు తయారు చేయాలన్నారు. ముస్లింలకు అమలవుతున్న నాలుగు శాతం రిజర్వేషన్లను కాపాడటానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకించి మైనార్టీల ఆస్తులను కాపాడాలన్నారు. మైనార్టీలు వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు స్థాపించుకోవడానికి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిధులు ఇప్పించాలన్నారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్ఎండి ఫరూక్, డా. బైరెడ్డి శబరిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. నంద్యాలలో మైనార్టీలకు స్టడీ సెంటర్, ఉర్దూ, అంగన్‌వాడీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. మసీదులు కట్టుకోవడానికి కావాల్సిన నిధులను విడుదల చేయిస్తామన్నారు. అలాగే నంద్యాలకు చెందిన వికలాంగుడైన మైనార్టీ యువకుడైన హర్షద్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం లాగే పారా ఒలంపియన్ గెలిచిన విజేతలకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హర్షద్‌కు ఆర్థిక సాయంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం అందించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నంద్యాలకు పేరు ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారులైన హర్షద్, కానిస్టేబుల్ పర్వతుల్లా, బాబా ఫకృద్దీన్, సయ్యద్ ముస్తాక్ అహమ్మద్‌లకు మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపి బైరెడ్డి శబరిలు ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో ఉమ్మడి జిల్లాల డిఎండబ్ల్యూ సబిమా పర్విన్, జిల్లా డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, నంద్యాల ముస్లిం జేఏసి గౌరవాధ్యక్షులు అబ్దుల్ సమద్, రాష్ట్ర నూరు బాష సంఘం అధ్యక్షులు డా. బాబన్, నేషనల్ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, డా. నిరంజన్, క్రిష్టియన జేఏసి పాస్టర్ ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో బుధూరు పాఠశాల



వృధాగా ఉన్న ఆర్.ఓ ప్లాంటు



నిలిచిపోయిన తరగతి గదులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. ఈ పాఠశాలలో 120మంది విద్యార్థులువిద్యను అభ్యసిస్తున్నారు. నాడు,నేడు కింద గత ప్రభుత్వలో తాగునీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటుచేసింది. గ్రామానికి సరఫరా అయ్యే కొళాయి పైపులైన్ నుంచి తాగు నీటిని పాఠశాల విద్యార్థులకు సరఫరా చేసేవారన్నారు. జల జీవన్ మిషన్ కింద పైపులైన్‌ను గ్రామంలో వేస్తుండగా, పైపులైన్‌ను తవ్వుతుండగా,పాఠశాలకువచ్చే పైపు పగిలిపోయింది. దీంతో పాఠశాలకు నీటి సరఫరా నిలిచిపోయిందని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో ఉన్నార్. ఓప్లాంట్ వృధాగా ఉంది. విద్యార్థులకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. నాడు నేడు కింద రూ.39లక్షలు మూడు అదనపు గదుల కోసం నిధులుమంజూరు అయ్యాయి. కానీ ఆ గదులు పునాదులకే పరిమితమయ్యాయి. నిధులు లేకపోవడంతో పనులు నిలిచిపోయాయి. గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను,గదుల కొరతను తీర్చాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నేరాల నియంత్రణకే పోలీసుల పల్లె నిద్ర

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణకే పోలీసులు పల్లె నిద్రలు చేస్తున్నారని ఎస్ఐ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలం లోని చిన్నవంగలి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎస్ఐ మాట్లాడుతూప్రజలందరు రాజకీయాలకు,కుల,మతాలకు అతీతంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, డెబిట్ కార్డుల నెంబర్లు చెప్పవద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో చదువుకోవాలని సూచించారు. గ్రామాలకు అనుమానాస్పద వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎత్తిపోతల పథకాలను వెంటనే పునరుద్ధరించాలి

– రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** నియోజక వర్గంలో మూడు మండలాల్లో రైతుల పపంట పొలాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలను వెంటనే పునరుద్ధరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం వారు గురు రాఘవేంద్ర ప్రాజెక్టు, మాధవరం ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామని చెబుతున్న టీడీపీప్రభుత్వం మాధవరం, బసలదొడ్డి ఎత్తిపోతల పథకాలను ధ్వంసం చేసి సుమారు మూడు నెలలు అవుతున్నప్పటికీ పునరుద్ధరించడంలో జాప్యం చేయడం రైతులను నష్టపర్చడమేనన్నారు. మూడు మండలాల్లో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుణశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేక నిలిచిపోయిన నిర్మాణం

(మొదటి పేజి తరువాయి)

అదనపు గదుల నిర్మాణం కోసం మొత్తం అంచనా విలువ రూ.36లక్షలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పనులు ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు గోడలువరకు మాత్రమే నిర్మాణ పనులు జరిగాయని, క్రమంగా బిల్లులైన కాటికి పనిచేసి వదిలేయడంతో గోడలకే పరిమితం అయ్యాయి. సంబంధిత అధికారులు పనుల్లో జాప్యం చేయడంతో ఆసంపూర్ణంగా మిగిలిపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన నాడు నేడు పనులు ఈ ప్రభుత్వంలోనైనా పూర్తయ్యేనా అని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం స్పందించిపెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇంజనీర్‌ను వివరణ అడుగగా, నిధులు మంజూరు అయితే, కేవలం 12లక్షల 44వేల రూపాయలు మాత్రమే పేరెంట్స్ కమిటీ ఖాతాలో జమ అయ్యాయని, చేపట్టాల్సిన పనులకు నిధులు లేక నిర్మాణంనిలిచిపోయిందని అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే పూర్తి చేస్తామన్నారు.

**గదులు లేక విద్యార్థులకు అవస్థలు :** అదనపు గదులు లేక విద్యార్థులు ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. అసంపూర్ణంగా ఉన్న గదుల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తే విద్యార్థులకు చదువుకోవడానికి అవస్థలు ఉండవన్నారు.

## ఆది దంపతులకు శాస్త్రోక్తంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కళ్యాణం కోసం శ్రీశైల దేవస్థానంలో శ్రీస్వామి,అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో సర్కారి సేవగా జరిపించబడుతోంది. ఈ క్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహా గణపతిపూజ జరిపించి అనంతరం శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించారు.

**శ్రీశైలంలో భక్తుల రద్దీ :** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో స్వామి,అమ్మవార్ల దర్శనార్థమై ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి నేరుగా స్వామి అమ్మవార్ల దర్శనార్థమే ఆలయ క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి,అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

**భక్తులను అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానోఅలరిస్తున్నాయి. ఆదివారం సాయంత్రం శైవసాహిత్య కవితా వైభవం అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ,బుర్రకథ,సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని,ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.

## దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

-శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని సీఐ జీ. ప్రసాదరావు హెచ్చరించారు. శ్రీశైలం పరిసరాలలో పొగాకు రహితంగా చేసేలా పలు దుకాణాల్లో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. సిగరెట్, గుట్కా,తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కేసులు తప్పవని,అందరి సహకారంతో క్షేత్ర పవిత్రతను కాపాడుకుందామని అన్నారు.